రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
సంపుటి : 02 సంచిక : 291 ఆదివారం 09-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## పడిపోయిన గాలి నాణ్యత ప్రమాణాలు.. రెడ్ జోన్‌లోకి ఢిల్లీ


- పలు ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత 400 దాటినట్లు వెల్లడి
- పలు ప్రాంతాలు అత్యంత ప్రమాదకర దశలో ఉన్నట్లు కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడి
- చర్యలకు ఉపక్రమించిన ముఖ్యమంత్రి రేఖా గుప్తా

దేశ రాజధాని ఢిల్లీ, ఎన్‌సీఆర్‌లో గాలి నాణ్యత ప్రమాణాలు దారుణంగా పడిపోయాయి. గడిచిన 24 గంటల్లో పలు ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత 400 (గాలి నాణ్యత సూచిక) దాటింది. శీతాకాలం ఆరంభమవ్వడంతో గాలి నాణ్యత ప్రమాణాలు మరింతగా పడిపోయాయని, పలు ప్రాంతాల్లో తీవ్ర కాలుష్యం నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు తెలిపింది. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో 400 దాటగా, గ్రేటర్ నోయిడాలో గాలి నాణ్యత 354, ఘజియాబాద్‌లో 339గా ఉన్నట్లు కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు శనివారం సాయంత్రం 4 గంటలకు గాలి నాణ్యతను లెక్కించింది. నగరంలోని 38 ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణ బోర్డు కాలుష్య తీవ్రతను పరిశీలించింది. శనివారం నమోదైన ఏక్యూఐని పరిశీలించగా వజీపూర్‌లో 420, బెరారిలో 418, వివేక్ విహార్‌లో 406, నెహ్రూ నార్‌లో 404, అలీపూర్‌లో 402 పాయింట్లు దాటినట్టు బోర్డు గుర్తించింది. ఈ ప్రాంతాలన్నీ అత్యంత ప్రమాదకరమైన దశలో ఉన్నాయని బోర్డుకు చెందిన సమీర్ యాప్ ఆందోళన వెలిబుచ్చింది. గాలి నాణ్యత అంతకంతకూ పడిపోతుండటంతో ముఖ్యమంత్రి రేఖా గుప్తా చర్యలకు ఉపక్రమించారు. వాహనాల రద్దీని తగ్గించడం కోసం ప్రభుత్వ కార్యాలయాల వేళలను మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. పర్యావరణ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం తర్వాత కార్యాలయాల వేళలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు ఉంటాయని వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయాల పని వేళలను ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్ణయించారు.


2లో

## 'బిహార్‌కు తుపాకుల రాజ్యం వద్దు- పిల్లల మెదళ్లలో విషం నింపుతున్నారు'

బిహార్‌కు అవినీతి, తుపాకుల ప్రభుత్వం అక్కర్లేదంటూ మహాగట్‌బంధన్‌పై ప్రధాని నరేంద్రమోదీ మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు అలాంటి ప్రభుత్వాన్ని కోరుకోవడం లేదని తెలిపారు. ప్రతిపక్ష నాయకులకు నిద్రలేని రాత్రులు ఇస్తున్నారని అన్నారు. ఈ మేరకు సీతామర్హిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ, వేదికపై పలు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఓ వీడియోలో బాలుడు మాట్లాడిన విషయంపై పరోక్షంగా స్పందించారు.తాము విద్యార్థులకు ల్యాప్ టాప్స్, ఫుట్‌బాల్‌లు, హాకీ స్టిక్‌లను అందిస్తున్నామని మోదీ తెలిపారు. కానీ ప్రజలకు రివాల్వర్లు ఇవ్వడం గురించి ఆర్జేడీ మాట్లాడుతుందని దుయ్యబట్టారు. పిల్లలను గ్యాంగ్‌స్టర్లుగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. వారి మెదళ్లలో విషం నింపుతున్నారని విమర్శించారు. యువతను రౌడీలు, దోపీడీదారులుగా మార్చాలని ఆర్జేడీ కోరుకుంటుందని ఆరోపించారు. కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో కేంద్రం రూపాయి ఇస్తే ప్రజలకు 15 పైసలే అందేవని మండిపడ్డారు. దోపిడీకి కారణమెవరో అందరికీ తెలుసని దుయ్యబట్టారు.



"బిహార్‌లో పిస్టల్‌తో వచ్చి హ్యాండ్సప్ అని చెప్పడం. ఫ్యాషన్‌గా ఉండేది కదా. ఇప్పుడు బిహార్‌లో అలాంటివారికి స్థానం లేదు. బిహార్‌లో స్టార్టప్‌ల గురించి కలలు కనేవారు కావాలి. హ్యాండ్సప్ చెప్పేవాళు వద్దు. మేం పిల్లల చేతికి పుస్తకాలు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు ఇస్తున్నాం. మనపిల్లలు ఆటల్లో ఎదగాలని వారికి క్రికెట్ బ్యాట్లు ఇస్తున్నాం. హాకీస్టిక్, ఫుట్‌బాల్, వాలీబాల్ అందిస్తున్నాం. కానీ ఆర్జేడీ మాత్రం బిహార్ యువతకు రివాల్వర్లు, డబుల్ బ్యారెల్ గన్లు ఇవ్వడం గురించి మాట్లాడుతోంది. ఆ వ్యక్తులు తమ పిల్లలను మాత్రం మంత్రిని చేయాలనుకుంటున్నారు. తమ పిల్లలను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రులను చేయాలని వారు కలలు కంటున్నారు. మీ

మిగతా 2లో

## 'మా పాలనలో 88 వేలమంది చొరబాటుదారులను వెనక్కి పంపాం'



## ఏడు జన్మలెత్తినా లాలూలా మోదీ కుంభకోణాలు చేయలేరు: అమిత్ షా

### బిహార్ ఎన్నికలు- పూర్ణియాలో అమిత్ షా ప్రచారం



బిహార్‌లో హోరాహోరీగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ రాజకీయ నేతల మాటల దాడులు మరింత తీవ్రమయ్యాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం పూర్ణియాలో జరిగిన భారీ ఎన్నికల సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై విరుచుకుపడ్డారు. సీమాంచల్ ప్రాంతాన్ని చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు ఇద్దరూ కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి దేశం నుంచి బహిష్కరిస్తామని స్పష్టం చేశారు."బిహార్ ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలా? లేక అవినీతి, కుటుంబ రాజకీయాలకు ఓటు వేయాలా? అన్నది ఇప్పుడు నిర్ణయించే సమయం వచ్చింది. రాహుల్, తేజస్వీలు కలిసి సీమాంచల్ ప్రాంతాన్ని అక్రమ వలసదారుల అడ్డాగా మార్చేందుకు కుట్ర చేస్తున్నారు. ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి ఎన్నికల జాబితా నుంచి తొలగిస్తాం. వారిని వారి దేశాలకు పంపిస్తాం" అని అమిత్ షా తెలిపారు.తేజస్వీ యాదవ్ ఇటీవల ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ అమిత్ షా కౌంటర్ ఇచ్చారు. "ఏడు జన్మలెత్తినా మోదీ లాలూ ప్రసాద్ యాదవ్‌లా కుంభకోణాలు చేయలేరు. లాలూ రైల్వేలో చేసిన అవినీతిని దేశం మరచిపోలేదు. కానీ మోదీ ప్రజల కోసం పనిచేస్తున్నారు, దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారు" అని తెలిపారు. బిహార్‌లో 160 స్థానాల్లో ఎన్డీఏ విజయం సాధించి స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో సగం ప్రాంతం

## గౌరవాన్ని కాపాడుకోని మోదీ- గాంధీ చేసిన పోరాటమే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోంది: ప్రియాంక


2

## జమ్ముకశ్మీర్‌లో భారత ఆర్మీ 'ఆపరేషన్ పింపుల్'



: జమ్ముకశ్మీర్‌లోని కుప్వాడాలో నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదుల చొరబాటు ప్రయత్నాన్ని సైన్యం భగ్నం చేసింది. ఈ క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్టు అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని పేర్కొన్నారు.
కుప్వాడాలోని కెరాన్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదులు చొరబాటుకు యత్నిస్తున్నట్టు శుక్రవారం నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ముష్కరులను అడ్డుకునేందుకు 'ఆపరేషన్ పింపుల్' కింద శుక్రవారం(నవంబర్ 7న భారత్ ఆర్మీకి చెందిన చినార్ కార్ప్స్ తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో శనివారం ఉదయం ఉగ్రవాదులు ఎదురుపడి కాల్పులు జరిపారు. అప్రమత్తమైన సైనికులు ఎదురుకాల్పులు జరపడంతో ఇద్దరు ముష్కరులు హతమయ్యారు. కెరాన్ సెక్టార్‌లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్టు చినార్ కార్ప్స్ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేసింది. అంతకుముందు నవంబర్ 5న కిష్తివాడ్ జిల్లా ఛత్రులోని కల్బన్ అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. కిష్తివాడ్‌లోని ఛత్రు ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు కొన్ని నెలలుగా నక్కి ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే సమాచారం

మిగతా 2లో

## దక్షిణాఫ్రికాలో జరిగే జీ-20 సదస్సును బహిష్కరిస్తున్నాం- ట్రంప్ సంచలన ప్రకటన

- ఖండించిన దక్షిణాఫ్రికా ప్రభుత్వం
- తెల్లజాతి ఆఫ్రికన్ రైతులకోసం అమెరికా చర్యలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న గ్రూప్ ఆఫ్ 20 (జీ20) దేశాల అధినేతల సదస్సుకు అమెరికా నుంచి ఎవరూ ఎవరూ హాజరు కారని ఆయన స్పష్టం చేశారు. దక్షిణాఫ్రికాలో మైనారిటీలైన శ్వేతజాతి రైతులను చూస్తున్న తీరుపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. ఇటీవల మియామిలో చేసిన ప్రసంగంలో దక్షిణాఫ్రికాను జీ20 గ్రూప్ నుంచి తొలగించాలని డిమాండ్ చేసిన ట్రంప్, తాజాగా అక్కడ జరిగే సదస్సును బహిష్కరించాలని నిర్ణయించారు. ఇదిలా ఉండగా, ఈ ఏడాది ప్రారంభంలో జీ-20 విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. ఆ సమావేశాన్ని కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో బహిష్కరించారు.
వాస్తవానికి ట్రంప్ ఇప్పటికే తాను జీ20 సదస్సుకు హాజరు కావట్లేదని ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో

మిగతా 2లో

# ఏడు జన్మలెత్తినా లాలూలా మోదీ కుంభకోణాలు చేయలేరు: అమిత్

కాంగ్రెస్%-%ఆర్జేడీ కూటమికి తలుపులు మూసేసిందని అన్నారు.
మరోవైపు, రాహుల్ గాంధీ ఆరోపణలపై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రోహ్‌తాస్‌లో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, "బిహార్‌లో ఓట్ల చోరీ జరుగుతోందని రాహుల్ గాంధీ అంటున్నారు. ఆ ఆరోపణలు పూర్తిగా నిరాధారం. నిజంగా ఏమైనా ఆధారాలు ఉంటే ఎన్నికల సంఘాన్ని సంప్రదించండి" అని సూచించారు. కాంగ్రెస్‌పై కూడా తీవ్ర విమర్శలు గుప్పించారు. "ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం లేదు. అందుకే తప్పుడు ఆరోపణలతో ఓటర్లను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోంది. కులం, మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తోంది" అని దుయ్యబట్టారు. రక్షణ దళాలను రాజకీయాల్లోకి లాగొద్దని రాహుల్ గాంధీకి హితవు పలికారు.బిహార్ ఎన్నికల మొదటి దశలో 65 శాతం కంటే ఎక్కువ ఓటింగ్ నమోదుకావడంతో అన్ని పార్టీలూ రెండో దశకు బరిలోకి దిగాయి. ఈ క్రమంలో నాయకుల మాటల సమరం మరింత వేడెక్కింది. ఒకవైపు ఎన్డీఏ అభివృద్ధిని ప్రధాన అజెండాగా తీసుకుంటే, మరోవైపు మహాగఠ్‌బంధన్ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతు సమస్యలను ప్రధానంగా ఎత్తి చూపుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కిన నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. సీమాంచల్ ప్రాంతం ముస్లిం జనాభా ఎక్కువగా ఉండటంతో, చొరబాటుదారుల అంశాన్ని ప్రస్తావించడం ఎన్నికల వ్యూహాత్మక కదలికగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# 'బిహార్‌కు తుపాకుల రాజ్యం వద్దు- పిల్లల మెదళ్లలో విషం నింపుతున్నారు'

పిల్లలను మాత్రం దోపిడీదారులుగా, గ్యాంగ్‌స్టర్లుగా చేయాలనుకుంటున్నారు""అలా రాష్ట్రంలోని పిల్లల కోసం ఆర్జేడీ ఏం చేయాలనుకుంటుందో వారి ఎన్నికల ప్రచారంలో స్పష్టంగా కన్పిస్తోంది. జంగిల్‌రాజ్‌ల పాటలు, నినాదాలు వినండి. కచ్చితంగా మీరు షాక్ అవుతారు. వారి వేదికలపై అమాయక పిల్లలతో దోపిడీదారులుగా, గ్యాంగ్‌స్టర్లుగా మారాలనుకుంటున్నామని చెప్పాలంటూ బలవంతం చేస్తున్నారు. అందుకే బిహార్‌లో పిల్లలు డాక్టర్లు అవ్వాలా? దోపిడీదారులు కావాలా? మన పిల్లలను చెడ్డవారిగా మారాలని కోరుకునే వారిని మనం ఎప్పుడైనా గెలిపిస్తామా" అంటూ ప్రజలకు ప్రధాని మోదీ ప్రశ్నించారు.ఆర్జేడీ, కాంగ్రెస్‌లకు ఇండస్ట్రీలో ఏ,బీ,సీ,డీలు కూడా తెలియవని మోదీ ఎద్దేవా చేశారు. పరిశ్రమలు ఎలా మూసేయాలో మాత్రమే వారికి తెలుసని విమర్శించారు. జంగిల్ రాజా 15 ఏళ్ల పాలనలో బిహార్‌లో ఓ పెద్ద ఆస్పత్రి గానీ, వైద్య కళాశాల కానీ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. సీఎం నీతీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి వచ్చాకే బిహార్ ప్రజలకు కోల్పోయిన నమ్మకం తిరిగి వచ్చిందని తెలిపారు. పెట్టుబడిదారులు రాష్ట్రానికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలను నిందించిన వారిని ఎన్నికల్లో శిక్షించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. మొదట విడత పోలింగ్‌లో ప్రజలు ఎన్డీఏ వైపు ఉన్నారని తెలిపారు.విదేశీ పర్యాటకులు మన వందే భారత్ రైళ్లను చూసి ఆశ్చర్యపోతున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో కనెక్టివిటీని పెంపొందించడానికి మరిన్ని వందే భారత్ రైళ్లను మొదలుపెట్టినట్లు చెప్పారు. ఈ మేరకు ఉత్తర్‌ప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటిస్తున్న మోదీ, శనివారం ఉదయం నాలుగు వందే భారత్ రైళ్లను పచ్చజెండా ఊపి ప్రారంభించారు.అయితే దేశంలో 160కి పైగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రస్తుతం నడుస్తున్నాయని చెప్పిన ప్రధాని మోదీ, ఆ ఘనత సాధించినందుకు దేశ పౌరులను అభినందించారు. "నేడు, వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు తదుపరి తరం భారతీయ రైల్వేకి పునాది వేస్తున్నాయి. ఇది భారతీయ రైల్వేను మార్చడానికి పూర్తి కసరత్తు. వందే భారత్ అనేది భారతీయుల కోసం, భారతీయులు తయారు చేసిన రైలు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. ఇప్పుడు విదేశీ పర్యాటకులు కూడా వందే భారత్ రైళ్లను చూసి ఆశ్చర్యపోతున్నారు" అని ప్రధానమంత్రి తెలిపారు."ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఆర్థికాభివృద్ధికి ప్రధాన కారణం వాటి మౌలిక సదుపాయాలు. ఒక ప్రాంతంలో చాలా కాలంగా రైల్వే లైన్ లేకపోతే, కానీ అక్కడ రైల్వే ట్రాక్ వేసిన వెంటనే ఆ నగరం స్వయంగా అభివృద్ధి చెందడం ప్రారంభిస్తుంది. మెరుగైన కనెక్టివిటీ లభించిన వెంటనే నగరం అభివృద్ధి దానంతట అదే ప్రారంభమవుతుంది. మౌలిక సదుపాయాలు అంటే భారీ వంతెనలు, రహదారులకే పరిమితం కాదు. నిర్మించిన విమానాశ్రయాల సంఖ్య, నడుస్తున్న వందే భారత్ రైళ్ల సంఖ్య కూడా. ఇవన్నీ అభివృద్ధితో ముడిపడి ఉన్నాయి. నేడు భారతదేశం కూడా ఆ మార్గంలో చాలా వేగంగా కదులుతోంది" అని ప్రధానమంత్రి మోదీ చెప్పారు.వికసిత్ భారత్‌ను నిర్మించాలనే లక్ష్యంలో వందే భారత్ రైళ్లు ఒక ముఖ్యమైన మైలురాయిగా ఆవిర్భవిస్తున్నాయని మోదీ తెలిపారు. ప్రయాగ్‌రాజ్, అయోధ్య, హరిద్వార్, చిత్రకూట్, కురుక్షేత్ర వంటి ప్రదేశాలు చాలా కాలంగా దేశ ఆధ్యాత్మిక జీవనాధారాలుగా ఉన్నాయని అన్నారు. వందే భారత్ నెట్‌వర్క్ ద్వారా వాటిని అనుసంధానించడం దేశ అభివృద్ధి ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుందని ప్రధాని మోదీ అన్నారు.
"ప్రయాగ్‌రాజ్, అయోధ్య, హరిద్వార్, చిత్రకూట్, కురుక్షేత్ర వంటి లెక్కలేనన్ని తీర్థయాత్ర స్థలాలు మన ఆధ్యాత్మిక ప్రవాహానికి కేంద్రాలు. నేడు ఆ పవిత్ర నివాసాలు వందే భారత్ నెట్‌వర్క్ ద్వారా అనుసంధానించడం వల్ల దేశ సంస్కృతి, విశ్వాసం, అభివృద్ధికి ఉపయోగపడుతుంది. భారతదేశ వారసత్వ నగరాలను దేశ అభివృద్ధికి చిహ్నాలుగా మార్చే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గత 11 సంవత్సరాలుగా ఉత్తర్‌ప్రదేశ్‌లో అభివృద్ధి పనులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని, తీర్థయాత్రలు శ్రేయస్సును సృష్టించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని మోదీ పేర్కొన్నారు. "గత సంవత్సరం 11 కోట్ల మంది భక్తులు కాశీని సందర్శించారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం తర్వాత, 6 కోట్లకు పైగా భక్తులు సందర్శించారు. వారి సందర్శన ఆర్థిక వ్యవస్థకు వేల కోట్ల రూపాయలు చేకూరేలా దోహదపడింది" అని ఆయన అన్నారు.మోదీ శనివారం ప్రారంభించిన నాలుగు వందే భారత్ రైళ్లు బనారస్- ఖజురహో, లఖ్‌నవూ- సహారన్‌పుర్, ఫిరోజ్‌పుర్- దిల్లీ, ఎర్నాకుళం- బెంగళూరు మార్గాల్లో పరుగులు పెట్టనున్నాయి. అవి ప్రధాన గమ్యస్థానాల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ఆయా ప్రాంతాల మధ్య కనెక్టివిటీని పెంచుతాయి. పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాయి. దేశవ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలకు మద్దతు ఇస్తాయి.

# గౌరవాన్ని కాపాడుకోని మోదీ- గాంధీ చేసిన పోరాటమే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోంది: ప్రియాంక

ౡతీఅుఖుఅుఖ +ఖఅన్లబ్రఙ దీఱఙ్ఘుతీ ఎఱంఅ్% : కట్టా (నాటు తుపాకీ) వంటి పదాలను ఉపయోగించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన గౌరవాన్ని కాపాడుకోవడం లేదని కాంగ్రెస్ నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారంటూ దుయ్యబట్టారు. ఓవైపు ప్రధానమంత్రి అహింసకు నిలయమైన 'వందేమాతరం'ను కీర్తిస్తూనే, మరోవైపు నాటు తుపాకీల గురించి మాట్లాడుతున్నారని ఆమె అన్నారు.బిహార్‌లోని కతిహార్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన ప్రియాంక, ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే ఇప్పుడు కాంగ్రెస్, మహాగఠ్‌బంధన్ చేస్తున్నాయని తెలిపారు. కేవలం రాజకీయ పోరాటం మాత్రమే కాదని, ఓటు హక్కుతో సహా పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడే పోరాటంగా వర్ణించారు. ప్రస్తుతం అది ముప్పులో ఉందని ఆమె పేర్కొన్నారు.
"కాంగ్రెస్ పార్టీ, మహాగఠ్‌బంధన్ నేడు పోరాడుతున్న యుద్ధం అప్పట్లో మహాత్మా గాంధీ పోరాడిన యుద్ధం లాంటిదే. నేటికీ, మేము మీ హక్కుల కోసం, సత్యం కోసం, ఒక సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. అది నరేంద్ర మోదీ సామ్రాజ్యం. నేడు, ఆయన ప్రజలను అణచివేయడం ద్వారా ఈ దేశాన్ని అదే విధంగా నడుపుతున్నారు. ఆయన పార్టీ వదంతులను, గాలివార్తలను వ్యాప్తి చేస్తోంది" అని ఆమె అన్నారు.

రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య ప్రక్రియను బలహీనపరిచేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. "నేడు, మహాత్మా గాంధీ పోరాడిన హక్కులు ప్రమాదంలో ఉన్నాయి. అత్యంత ముఖ్యమైన హక్కుల్లో ఒకటి ఓటు హక్కు. నేడు, రాజ్యాంగాన్ని బలహీనపరిచేందుకు బీజేపీ తమ శాయశక్తులా ప్రయత్నించింది. వారు ఓట్ల దొంగతనం చేయడం ప్రారంభించారు" అని ఆమె జోడించారు.ఎన్డీఏ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమైందని, ప్రభుత్వ రంగ సంస్థలను ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకు అప్పగిస్తోందని ఆమె విమర్శించారు. మహిళలకు రూ.10,000 లంచం ఇచ్చి ఓట్లు రాబట్టుకోవాలని బీజేపీ భావిస్తోందని ఆరోపించారు. ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం.మరోవైపు, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేపలవేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగగా, దానిని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బిహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు.కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకుగానూ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

# 'మా పాలనలో 88 వేలమంది చొరబాటుదారులను వెనక్కి పంపాం'- బీజేపీపై దిగ్విజయ్ సింగ్ ఫైర్

అక్రమ వలసదారులను ప్రతిపక్షాలు కాపాడుతున్నాయంటూ బీజేపీ ఆరోపిస్తోన్న వేళ కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీఏ పదేళ్ల పాలనలో 88 వేలమంది చొరబాటుదారులను వెనక్కి పంపినట్లు పేర్కొన్నారు. కానీ, గత 11 ఏళ్లలో ఎన్డీయే సర్కారు కేవలం 2,400 మందిని మాత్రమే గుర్తించినట్లు సింగ్ విమర్శించారు.
"బిహార్ ఎన్నికల్లో చొరబాటుదారుల అంశాన్ని బీజేపీ పదేపదే లేవనెత్తుతోంది. కానీ, అసలు వాస్తవం ఏంటంటే యూపీఏ తన పదేళ్ల పాలనలో 88 వేలమంది అక్రమ వలసదారులను తిప్పిపంపింది. కానీ బీజేపీ మాత్రం 11 ఏళ్లలో కేవలం 2,400 మంది చొరబాటుదారులను మాత్రమే గుర్తించింది. యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు గుర్తించిన సంఖ్యలో ఇది మూడు శాతం కూడా లేదు. అయినప్పటికీ బీజేపీ ఎల్లప్పుడూ ఇదే అంశాన్ని ప్రస్తావిస్తోంది"
గతంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా ఎన్నికల సంఘం చూసుకునేది. కానీ, ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కింద పౌరసత్వాన్ని నిరూపించుకునే బాధ్యతను ప్రజలపైకి నెట్టేసింది. ఒకవేళ ఎవరైనా తమ పౌరసత్వాన్ని నిరూపించుకోలేకపోతే దాని పర్యవసానం ఏంటి? అని దిగ్విజయ్ సింగ్ ప్రశ్నించారు. 2003లో జనన ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, స్కూల్ సర్టిఫికేట్ల వంటివి సరిపోయాయని, ఇప్పుడు 99 శాతం భారతీయుల వద్ద లేని పత్రాలను డిమాండ్ చేస్తున్నారని ఆయన విమర్శించారు.
ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరుగుతున్నాయని, అభ్యర్థులకు ఇచ్చే ఓటర్ లిస్ట్, పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారుల వద్ద ఉండే జాబితాలు భిన్నంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతున్నారని, ఎన్నికలు ప్రకటించిన వెంటనే ఓటర్ల జాబితాను స్తంభింపజేయాలి తెలిపారు. తద్వారా ఓటర్లను చేర్చడం, తొలగించడం వంటివి అడ్డుకోవచ్చు సింగ్ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ సహా ఆయా రాష్ట్రాల్లో ఇటీవల 'ఎస్ఐఆర్' ప్రక్రియ ప్రారంభమైన వేళ ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.
తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్‌ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) చేపట్టనుంది. డిసెంబరు 4 వరకు ఓటర్ల వివరాలను ఎన్నికల కమిషన్ సేకరించనుంది. ఎస్ఐఆర్ నిర్వహించే ప్రాంతాల జాబితాలో బంగాల్, తమిళనాడు, కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, గోవా, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి. ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి మొత్తం 51 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. మరోవైపు డిసెంబర్ 9న సవరించిన ఓటర్ల జాబితా ముసాయిదాను ఈసీ విడుదల చేయనుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న తుది ఓటర్ల జాబితా ప్రచురణతో ఎస్ఐఆర్ ముగియనుంది. ఈ జాబితాలోని బంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిల్లో 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసోంలోనూ వచ్చే ఏడాది ఎన్నికలు ఉండగా అక్కడ ఎస్ఆర్ కోసం ప్రత్యేక తేదీని ప్రకటిస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఇటీవల వెల్లడించారు.

## జమ్ముకశ్మీర్‌లో భారత ఆర్మీ 'ఆపరేషన్ పింపుల్'- ఇద్దరు ఉగ్రవాదులు హతం

అందుకున్న వెంటనే భారత సైన్యంలోని వైట్ నైట్ కార్ప్స్, కశ్మీర్ పోలీసుల సంయుక్త బృందాలు ఆరేషన్ ఛత్రును ప్రారంభించాయి. ఉగ్రవాదులను గుర్తించిన భద్రతా దళాలు వారిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి.
ఇక జులైలో జమ్ముకశ్మీర్‌లో భద్రతా దళాలు చేపట్టిన 'ఆపరేషన్ మహాదేవ్'లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. వారిలో ఒకరు గతేడాది సోనామార్గ్ సొరంగం వద్ద ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాది. మరొకరు పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ సాహ్ అలియాస్ హాషీం ముషాగా గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. హర్వాన్ ప్రాంతంలో పహల్గాం ఉగ్రదాడిలో ఉగ్రవాదులు ఉపయోగించిన పరికరాలు వంటి అనుమానాస్పద కమ్యునికేషన్లను బలగాలు గుర్తించాయి. వెంటనే అప్రమత్తమైన బలగాలు ఆపరేషన్ మహదేవ్ పేరుతో సెర్చ్ ఆపరేషన్‌ను చేపట్టాయి. జమ్ముకశ్మీర్ పోలీసులు, భారత సైన్యం, సీఆర్పీఎఫ్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలో 24 రాష్ట్రీయ రైఫిల్స్, 4 పారా కమాండోల బృందాలు ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించాయి. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఆ ముగ్గురిని బలగాలు అంతమ్నొందించాయి.కాగా, ఏప్రిల్ 22వ తేదీన జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడ్డారు. పర్యటకులపై అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. 25 మంది పర్యటకులు పొట్టనపెట్టుకున్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు చెందిన ఉగ్రవాదులు తామే దాడికి పాల్పడినట్లు ప్రకటించారు. ఆ తర్వాత తమ ప్రకటనను వెనక్కి తీసుకున్నారు. ఈ దాడికి ప్రతీకారంగా సైన్యం ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేసింది.

## దక్షిణాఫ్రికాలో జరిగే జీ-20 సదస్సును బహిష్కరిస్తున్నాం- ట్రంప్ సంచలన ప్రకటన

ఆయన స్థానంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హాజరవుతారని అందరూ అనుకున్నారు. కానీ, ఇప్పుడు వాన్స్ కూడా తన ప్రయాణాన్ని రద్దు చేసినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి.
ఇదే సమయంలో ట్రంప్ తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్ వేదికగా దక్షిణాఫ్రికాలో జరిగే సదస్సును మొత్తానికే బహిష్కిరిస్తున్నట్లు ప్రకటించారు. 'జీ-20 సదస్సు దక్షిణాఫ్రికాలో జరగడం పూర్తి అవమానకరం. ఆ దేశంలో తెల్లజాతి రైతులపై జరుగుతున్న హింస, ఆస్తుల స్వాధీనం, హత్యలు వంటి దారుణాలు ప్రపంచానికి తెలియాలి' అని ట్రంప్ పేర్కొన్నారు.
తెల్లజాతి ఆఫ్రికన్ రైతులకోసం అమెరికా చర్యలు
ఇదిలా ఉండగా, ట్రంప్ ప్రభుత్వం చాలా కాలంగా దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వస్తోంది. తెల్లజాతి ఆఫ్రికన్ రైతులు దాడులకు గురవుతున్నారని, అక్కడి సర్కారు వారిని రక్షించడంలో విఫలమైందంటూ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో దక్షిణాఫ్రికాకు చెందిన తెల్లజాతీయుక కోసం ట్రంప్ ప్రభుత్వం చర్యలు కూడా చేపట్టింది. శరణార్థుల ప్రవేశాన్ని సంవత్సరానికి కేవలం 7,500 మందికి పరిమితం చేసిన అమెరికా ప్రభుత్వం అందులో ఎక్కువమంది తెల్లజాతి దక్షిణాఫ్రికన్లకు ప్రాధాన్యంగా పరిగణిస్తామని వెల్లడించింది.
ఖండించిన దక్షిణాఫ్రికా ప్రభుత్వం
కొంతకాలంగా అమెరికా చేస్తున్న ఆరోపణలను దక్షిణాఫ్రికా ప్రభుత్వం తిప్పికొట్టింది. దేశంలో తెల్లజాతి ప్రజలు ఇప్పటికీ నల్లజాతి ప్రజల కంటే ఎక్కువ స్థాయి జీవన ప్రమాణాలతో జీవిస్తున్నారని స్పష్టం చేసింది. వర్ణవివక్ష అనే తెల్లజాతి పాలనా వ్యవస్థ ముగిసిన ముప్పై సంవత్సరాల తరువాత కూడా వారు అధిక ఆర్థిక శక్తి కలిగి ఉన్నారని దక్షిణాఫ్రికా ప్రభుత్వ ప్రతినిధులు చెప్పారు. ఇదే అంశంపై దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా కూడా స్పందించారు. తెల్లజాతి రైతులపై వివక్ష, హింస జరుగుతున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు తప్పుడు సమాచారం అందినట్లు పేర్కొన్నారు.
జీ20 సదస్సు షెడ్యూల్
దక్షిణాఫ్రికా ప్రస్తుతం జీ20 అధ్యక్ష పదవిని డిసెంబర్ 1, 2024 నుంచి నవంబర్ 30, 2025 వరకు నిర్వహించనుంది. జీ20 సదస్సు ఈ ఏడాది నవంబర్ 22-23 తేదీల్లో జోహన్నెస్‌బర్గ్‌లో జరగనుంది. ఈ సదస్సు ఆఫ్రికా ఖండంలో జరగడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... హైదరాబాద్ సీపీ కీలక ఆదేశాలు

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు వీలుగా నియోజకవర్గ వ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఈ నెల 9వ తేదీ (ఆదివారం) సాయంత్రం 6 గంటల నుంచి 11వ తేదీ (మంగళవారం) సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులను పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు జరగనున్న 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆంక్షలు మళ్లీ అమల్లో ఉంటాయని వివరించారు.
పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై టపాసులు పేల్చడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం వంటి వాటిపై నిషేధం ఉంటుందని తెలిపారు. పోలీసు ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

## ప్రభుత్వం సహకరించకున్నా.. విద్యా సంస్థలు నడుపుతున్నాం..

హైదరాబాద్: తనపై సీఎం రేవంత్ చేసిన ఆరోపణలకు వివరణ ఇస్తానని ప్రైవేటు విద్యా సంస్థల సంఘం ఛైర్మన్ రమేష్ అన్నారు. ఇవాళ(శనివారం) ఆయన ఏబీఎన్‌తో మాట్లాడారు. తాను సీఎం రేవంత్‌కి ఫ్యాన్ అని, రేవంత్ రెడ్డిని హీరో లాగా చూస్తానని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం అన్యాయం చేస్తే.. రేవంత్ సీఎం అయ్యాక సహాయం చేశారని గుర్తు చేసుకున్నారు. కొంత కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల ఇబ్బందులు వస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమకు సహకరిస్తోందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం చేసిన బకాయిల వల్లనే ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రమేష్ ఆరోపించారు. ప్రభుత్వం ఏం చెప్పినా.. ఒక ఒబిడియెంట్ విద్యార్థి లాగా వింటున్నానని తెలిపారు. విద్య వ్యాపారం కాదు సేవ అని స్పష్టం చేశారు. 97.23 శాతం ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. డొనేషన్లు తీసుకోమని ప్రభుత్వమే అధికారం ఇస్తోందని, ప్రభుత్వంలోనే లోపం ఉందన్నారు. వాటిని కలిసి సరిదిద్దుదామని తాము ప్రభుత్వానికి చెప్పామని తెలిపారు.ఈ మొత్తం వ్యవహారంలో ఫ్రాడ్ చేస్తున్నది తహసీల్దార్లని ఛైర్మన్ రమేష్ ఆరోపించారు. తహసీల్దార్లు దొంగ ఇన్‌కమ్ సర్టిఫికెట్లు ఇస్తున్నారని ఆరోపించారు. ఐదేండ్లుగా ప్రభుత్వం డబ్బు ఇవ్వకపోయినా.. విద్యా సంస్థలను నడుపుతున్నామని తెలిపారు. తమ వెనక ఏ రాజకీయ శక్తులు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వం డబ్బు ఇవ్వకుండా.. ట్రస్ట్ బ్యాంక్ లాంటిది ఏర్పాటు చేయాలని కోరారు. ప్రైవేట్ విద్యా సంస్థలన్నీ లక్ష కోట్ల టర్నోవర్ చేస్తున్నాయని విద్యా సంస్థల సంఘం ఛైర్మన్ రమేష్ వెల్లడించారు..

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల ఆందోళన..

హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిన్న(శుక్రవారం) రాత్రి 11 గంటలకు శంషాబాద్ నుంచి వియత్నాం వెళ్లాల్సిన విమానం ఇప్పటికీ వెళ్లకపోవడంతో రాత్రి నుంచి ప్రయాణికుల నిరసన తెలుపుతున్నారు. విమాన రాకపోకలపై ఎయిర్‌పోర్ట్ అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ప్రయాణికులు వాగ్వాదానికి దిగారు. విమానం ఎప్పుడు టేకాఫ్ అవుతుందో కూడా సిబ్బంది చెప్పకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని ఎయిర్‌లైన్ సిబ్బందిపై మండిపడుతున్నారు. మరోవైపు వీకెండ్ కావడంతో.. విమానాశ్రయం ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. ఈ నేపథ్యంలో విమానంలో 200 మంది ప్రయాణికులు రాత్రంతా ఎదురు చూశారు.అయితే.. దేశవ్యాప్తంగా తరుచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నా కూడా.. ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిన్న(శుక్రవారం) కూడా దేశ రాజధాని న్యూ ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఏటీసీ) వ్యవస్థలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీని ప్రభావంతో దాదాపు 800 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముందుగా షెడ్యూల్ చేసిన పలు విమాన సర్వీసులను రద్దు చేశారు.

దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం 09 నవంబర్ 2025

## పెబ్బేర్ లో యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




తొలి సమయం పెబ్బేరు నవంబర్ 8 పెబ్బేర్ లో యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సీఎం రేవంత్ రెడ్డి గారి 57వ జన్మదినం పురస్కరించుకొని కేకు కట్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా పరమయ్య గారి సాయిరెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ అన్ని శాఖల్లో కలుపుకుని 60,000 పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప మహానేత రేవంత్ రెడ్డి గారు,అదేవిధంగా ఒకవైపు ప్రజా సంక్షేమం, మరొకవైపు అభివృద్ధిని కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న శ్రీ రేవంత్ రెడ్డి గారికి నిండు నూరేళ్ల ఆయుస్సు ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమనికి పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ , సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ సభ్యులు శివ, లక్ష్మణ్ యాదవ్, నరేష్ నాయుడు శివ శంకర్, కిషోర్,తోమలపల్లి ప్రెసిడెంట్ శ్రీనివాసులు,శ్రీరామ్ వరప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న వెలుగు మురళి దంపతులు





తొలి సమయం, నెల్లికుదురు, నవంబర్ 8.నెల్లికుదురు మండల కేంద్రంలో ఈ రోజు ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తొర్రూర్ పిఎసిఎస్ సీఈఓ వెలుగు మురళి ఉమా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నెల్లికుదురు మండలానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోల సోమయ్య గారి పిలుపుమేరకు వారు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో నెల్లికుదురు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోల సోమయ్య, ఉపాధ్యక్షులు సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



తొలి సమయం, ఇల్లందునవంబర్, 08.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ మహిళా కాంగ్రెస్ సర్పంచ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మహిళా సర్పంచులు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సీఎం కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ కల్తి పద్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ప్రజానాయకుడుగా నిలిచారని చెప్పారు. ఆయన నాయకత్వంలో ప్రభుత్వరంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుంది అన్నారు. ముఖ్యంగా ప్రజా పాలన, ప్రజల కోసం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం, కళ్యాణ లక్ష్మి, రుణమాఫీ, రైతు భరోసా, తెల్ల రేషన్ కార్డు ,ప్రతి కుటుంబానికి 6 కిలోలు, ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, వంటి పథకాలు ద్వారా ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్తి పద్మ, స్వరూప, వెంకటలక్ష్మి, లలిత, నిర్మల, సరోజ, మాజీ వార్డు మెంబర్లు , నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలనిజిఎం కార్యాలయం ఎదుట ధర్నా.





**గుర్తింపు సంఘం( ఎఐటియుసి ) వినతిపత్రం అందజేశిన నాయకులు.**

తొలి సమయం, ఇల్లందునవంబర్, 08.ఇల్లందు:ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో శనివారం స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు తొలుత సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జీఎ వీసం కృష్ణయ్య కు నాయకులు అందజేశారు అనంతరం వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ సింగరేణి లో

మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి, పాత విధానంలోనే ఇన్వాలిడేషన్ నిర్వహించాలి.

మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలి.

సింగరేణి ఉద్యోగుల సొంత ఇల్లు పథకం ను అమలు చేయాలి.

అలవెన్స్‌ల పై విధించే ఆదాయపన్ను ను కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే భరించాలి.

వి కె కోల్ మైన్ మరియు జెకె ఎక్స్‌టెన్షన్ ఓసి లను పర్మనెంట్ ఉద్యోగులతోనే నడపాలి.

మారుపేర్లతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించి, విజిలెన్స్ వారి ద్వారా విచారణ జరిపి పెండింగ్ లో ఉన్న వారికీ ఉద్యోగావకాశం కల్పించాలి.

డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి మళ్లీ ఉద్యోగావకాశం కల్పించాలి.డిసిప్లినరీ చర్యల కోసం 150 మస్టర్లు చేయాలనే సర్క్యులర్‌ను యాజమాన్యం వెంటనే రద్దు చేయాలి.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను తక్షణమే నిర్వహించాలి.

ఓవర్మెన్ పాస్ అయిన సీనియర్ మైనింగ్ సర్దార్లకు (బీహార్) డిప్లొమా హెూల్డర్లకు ఓవర్మెనదోన్నతులు కల్పించాలని వారు యాజమాన్యం ను కొరారు సమస్యలు పరిష్కరించాలని లేకున్నా సమ్మె చేస్తామని వారు హెచ్చరించారు ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి , బానోత్ బాలాజీ,గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, దాట్ల వేంకటేశ్వర్లు,నూనె శ్రీనివాస్ ,పి యుగేందర్ ,మాలోత్ హరిసింగ్, అజ్మీరా కిషోర్ ,కలవల సిద్దార్థ్, బొల్లెద్దుల శ్రీనివాస్,షెక్ సర్వర్, చెరుకు సారయ్య,చిక్కా శ్రీనివాస్,రామారావు, దాట్ల శ్రీకాంత్,పెరుగు వెంకటేశ్వర్లు,వెంకట్ రెడ్డి,మంచిల వెంకటేశ్వర్లు,మురహరి, బాలాజీ,రంజిత్ కుమార్ ,సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సిపిఐ బస్ జాతను విజయవంతం చేయండి

**విజయ రాములు.**

తొలి సమయం, వనపర్తినవంబర్, 08. గోపాల్పేట, రేవల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహించారు. సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు పాల్గొని మాట్లాడుతూ ఖమ్మంలో జరుగు సిపిఐ 100 వసంతాల ముగింపు సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈనెల గద్వాల జిల్లా కేంద్రం లొ ప్రారంభమైన బస్సుజాత ఈనెల 15న మధ్యాహ్నం 12 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని ఆ బస్సు జాత వనపర్తి జిల్లాలో పెబ్బేరు, వనపర్తి, కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, అమరచింత తదితర మండలంలో సిపిఐ వందేళ్ళ పోరాట చరిత్రను ప్రచారం చేస్తూ అనంతరం నారాయణపేట జిల్లాకు వెళుతుందన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ శాఖల నుండి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాతను విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జె చంద్రయ్య వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి రమేష్ మండల కార్యదర్శిలు మంగలి శాంతయ్య,



యూసుఫ్ నాయకులు తిరుపతయ్య, అంజి, తాహిర్, శేఖర్, కోటయ్య, బుచ్చన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




తొలిసమయం, లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 08: కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టి, కార్యకర్తల్లో ధైర్యాన్ని కూడగట్టి, చైతన్యాన్ని నింపి, అధికారంలోకి తీసుకువచ్చి తెలంగాణ తొలి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా జనరంజక పాలన అందిస్తున్న సంక్షేమ సారధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు లక్ష్మీదేవిపల్లిమండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన నాయకులు ఒకరికొకరు తినిపించుకుని సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని కులగణన, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రుణమాఫీ, పొలం బాట లాంటి మెజారిటీ ప్రజల అవసరాలు తీరుస్తూ కాంగ్రెస్ పార్టీని, ప్రజా పాలన ముందుకు తీసుకు వెళ్తున్న నాయకుడిగా రేవంత్ రెడ్డి తెలంగాణలో గుర్తింపు తెచ్చుకున్నారని, సంక్షేమ పథకాలను గుర్తించిన ప్రజలు మరో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెఓ శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మాజీ సర్పంచులు బలరాం నాయక్, బండా వెంకటేశ్వర్లు, తాటి పద్మ, భూక్య పద్మ, బాదావత్ అనూష, పూణెం సంధ్య, అజ్మీర లైలా, పాంచానా పరుపు మహేష్, ఎండీ. అఫ్సర్ ఖాన్, కొంపల్లి వీరయ్య, ఉబ్బని రాజు, వజ్రా చందు, పాయం లక్ష్మీనరసు, రావు మధు, ధరావత్ దూబులో, ధరావత్ గణేష్, అంతడుపుల కృష్ణ, కుంజ సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం 09 నవంబర్ 2025

## న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ రాసాల సీతారాములు కష్టజీవి- ఆదర్శ నాయకుడు

### న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ మధు.





తొలి సమయం, ఇల్లందునవంబర్, 08.ఇల్లందు మండలం పోచారం గ్రామం లో న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ రాసాల సీతారాములు సంతాప సభ పోచారం సర్పంచ్ శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సంతాప సభలో న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకుడు కామ్రేడ్ మధు, ఇల్లందు మండల సహాయ కార్యదర్శి మోతిలాల్, రాజాలు, సంతు లు మాట్లాడుతూ సిపిఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ రాసాల సీతారాములు గారు ఆదర్శ నాయకుడు అని,నిస్వార్ధ ప్రజ సేవకుడు అని, గత 60 సంవత్సరాల నుండి విప్లవ ఉద్యమం లో చురుకుగా పని చేసాడని,పోచారం గ్రామ కార్యదర్శి గా పని చేసిన సమయం లో అనేక పోలీస్ కేసు లు,నిర్భంధం,వచ్చిన భయపడ లేదని, మాపియా ముఠా నాయకుడు శంకర్ నాయకత్వం లో దాడులను ఎదురుకొని పార్టీ నాయకుల ని కాపాడినాడని, పోచారం గ్రామ అభివృద్ధి లో చాలా క్రియశిలక పాత్ర పోసించాడని, పార్టీ లో క్రమశిక్షణ, నిబద్ధత తో ఉంటూ పని చేసాడని, ఎన్ని అటుపోట్లు ఎదురైనా చివరి దాకా విప్లవ ప్రతిఘటన పందా దారి లో ప్రయాణించాడు అని, సీతారాములు మరణం తో న్యూడెమోక్రసీ ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది అని అన్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ రాసాల సీతారాము లు గారి మృతదేహం పై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు ప్రగాఢ సంతాప సానుభూతి ని తెలిపారు.

ఈ కార్యక్రమం లో న్యూడెమోక్రసీ కార్యదర్శి తుడుం శ్రీను, మాజీ సర్పంచ్ శ్రీను, సంతు, ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి మాలు, వెంకట్రాం,ఇస్లావత్ వెంకన్న భూక్య లక్ష్మ, జరుపల లక్ష్మ, మల్సూర్, కిషన్, మంగీత్య, బొల్లెం లింగయ్య,, కోడి పాపారావు,కోటు, సురేష్, రమేష్, దేవుల, హార్జ్య, రామన్, మంగ్య, కేలోత్ చిన్య, కొక్య, హుస్సేన్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పడమటి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు,...



తొలి సమయం నర్సింహులపేట నవంబర్ 8 : నరసింహుల పేట మండలంలోని పడమటి గూడెం గ్రామంలో ముత్యాలమ్మ సెంటర్ నడిగడ్డ ప్రాంగణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఆదేశానుసారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

### ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు.



తొలి సమయం.ఇనుగుర్తి, నవంబర్ 08:ఇనుగుర్తి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, చిన్నాల కట్టయ్య,కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము, ఇనుగుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి జనార్ధన్, సూర్య నాయక్, కొలిపాక నారాయణ,మలిశెట్టి శ్యామ్, వల్ల%శీ%ల మురళి, మహ%శీ%కాలి సలీమ్, గందు అజయ్ కుమార్, కొట్టం చరణ్ మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బీహార్ ఎంపీ రెండు వేళ్లకూ సిరా గుర్తులు.. వివాదం కావడంతో జిల్లా యంత్రాంగం వివరణ

లోక్ జనశక్తి పార్టీ (రాంవిలాస్)కి చెందిన ఎంపీ శాంభవి చౌదరి రెండు వేళ్లకూ సిరా గుర్తు ఉండటం వివాదానికి దారితీసింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తొలిదశ పోలింగ్ 6న ముగిసింది. తొలి దశ పోలింగ్ సమయంలో ఎంపీ శాంభవి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన తర్వాత తన కుటుంబంతో కలిసి మీడియా ముందుకు వచ్చారు. అప్పుడు కుడి చేతికి ఉన్న సిరా గుర్తును చూపించారు.అనంతరం తండ్రి సంజ్ఞ చేయడంతో ఆమె ఎడమ చేతికి ఉన్న సిరా గుర్తును చూపించారు. రెండు వేళ్లకూ సిరా గుర్తు ఉండటం వివాదానికి దారి తీసింది. ఆమె రెండుసార్లు ఓటు వేశారనే విమర్శలు వచ్చాయి.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### డీసీసీ కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలు

తొలిసమయం, కొత్తగూడెం, నవంబర్ 08 : రేవంత్ రెడ్డి అధికారంలో ఉంటే సంక్షేమం నిరుపేదల వెంటే ఉంటుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ మోతుకూరి ధర్మారావు,, టీపీసీసీ సభ్యులు, సంవిధాన్ బచాఓ కమిటీ సభ్యులు జేబి శౌరి అన్నారు. సీఎం జన్మదిన పురస్కరించుకొని శనివారం కొత్తగూడెం బస్టాండ్ ప్రాంతంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి ఒక్కో మెట్టు ఎదుగుతూ సీఎం స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డికి సామాన్య ప్రజల కష్టసుఖాలు బాగా తెలుసన్నారు. అందుకే అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఆయన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిత్యం ప్రజల కోసం శ్రమించే సీఎం రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని, భవిష్యత్తులో రేవంత్ రెడ్డి ద్వారా మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు వెలుగులోకి రావాలని, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఆశీస్సులతో లోటు బడ్జెట్ ఉన్నపటికీ రాష్ట్ర సంక్షేమాన్ని విజయవంతంగా నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ఏలూరి కోటేశ్వరరావు, చుంచుపల్లి మండల పార్టీ కన్వీనర్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు పెగడ బిక్షపతి, 29వార్డు మాజీ కౌన్సిలర్ తంగెళ్ళ లక్ష్మణ్, గరీబ్ పేట మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, పట్టణ మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ దావుద్, పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్, ఏఎస్ జె జిల్లా ప్రెసిడెంట్ షేక్ కరీం ఖాద్రి, మైనార్టీ నాయకులు నిస్సార్, ఓబిసి పట్టణ చైర్మన్ గాండ్ల సురేష్, జిల్లా ఓబీసీ కన్వీనర్ కుప్పారపు నరసింహారావు, ఐఎన్టియుసి నాయకులు సైమన్, కాంగ్రెస్ నాయకులు మోరె రమేష్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం .




నర్సింహులపేట మండలం పెద్ద నాగారం గ్రామం నిర్వహించడం జరిగింది , ఇందులో భాగంగా నరసింహుల పేట ఏఈ పాండు గారు మాట్లాడుతూ రైతులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు పొల్లు అలాగే కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన, ట్రాన్స్ఫార్మర్లు వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరు మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని విద్యుత్ శాఖ వారు రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని రైతులను కోరారు ఇట్టి కార్యక్రమంలో %ూజు% పాండు, లైన్ ఇన్స్పెక్టర్ మల్సూర్, లైన్ మెన్ లింగయ్య, ఏ ఎల్ ఎం అశోక్ మరియు సిబ్బంది శ్రీను,రమేష్ పాల్గొన్నారు.

## డిసెంబర్ ఒకటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు-

2025 : పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు శనివారం ప్రకటించారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు శీతాకాల సమావేశాల వరకు జరుగుతాయని వెల్లడించారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ వేదికగా పలు వివరాలు పంచుకున్నారు.

డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 19వ తేదీ వరకు పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపినట్లు కిరణ్ రిజిజు చెప్పారు. రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసే అర్థవంతమైన ఫలితాలను నిర్ధరించడం లక్ష్యంగా పెట్టుకున్నాయని ఆయన చెప్పారు.

"భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము 2025 డిసెంబర్ 1 నుంచి 2025 డిసెంబర్ 19 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనను ఆమోదించారు. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే, ప్రజల ఆకాంక్షలకు సేవ చేసే నిర్మాణాత్మక %ఐ% అర్థవంతమైన సమావేశాలను ఆశిస్తున్నాం"

అయితే పార్లమెంట్ శీతాకాల సమావేశాలను అసాధారణంగా ఆలస్యం చేసిందని, కుదించిందని కాంగ్రెస్ పేర్కొంది. ప్రభుత్వానికి లావాదేవీలు చేయాల్సిన పని లేదని, బిల్లులు ఆమోదించాల్సిన అవసరం లేదని, చర్చలు అనుమతించాల్సిన అవసరం లేదేమోనని వ్యాఖ్యానించింది. ఈ సంవత్సరం శీతాకాల సమావేశాలు కేవలం 15 పని దినాలు మాత్రమే ఉంటాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. .

"పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1 నుండి 19 వరకు ఉంటాయని ఇప్పుడే ప్రకటించారు. ఇది అసాధారణంగా ఆలస్యం చేసి కుదించారు. సమావేశాలు కేవలం 15 పని దినాలు మాత్రమే. దీని ద్వారా ఏమి సందేశం తెలియజేస్తున్నారు? ప్రభుత్వానికి లావాదేవీలు నిర్వహించాల్సిన పని లేదు, బిల్లులు ఆమోదించాల్సిన అవసరం లేదు, చర్చలు అనుమతించాల్సిన అవసరం లేదేమో" అని రమేశ్ అన్నారు. గత సంవత్సరం శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు జరిగాయి.



మరోవైపు, జులై 21వ తేదీన ప్రారంభమైన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు, షెడ్యూల్ ప్రకారం ముగియడానికి ఒక రోజు ముందుగా ఆగస్టు 21వ తేదీన ముగిశాయి. లోక్‌సభ, రాజ్యసభ రెండు కూడా నిరవధికంగా వాయిదా పడ్డాయి. వర్షాకాల సమావేశాల్లో 32 రోజుల పాటు 21 రోజులపాటు సభలు నడిచాయి. బిహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సారాంశ సవరణపై చర్చ కోసం ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో సెషన్ నిరంతరం అంతరాయం కలిగింది. పదే పదే వాయిదా పడటం వల్ల, లోక్‌సభ ఉత్పాదకత దాదాపు 31 శాతం ఉండగా, రాజ్యసభ ఉత్పాదకత దాదాపు 39 శాతంగా ఉంది.

పార్లమెంట్ నిరవధిక వాయిదా- ప్రతిపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ అసహనం

అదే సమయంలో పార్లమెంటు వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం, వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభలో 14 బిల్లులు ప్రవేశపెట్టగా, 12 బిల్లులు దిగువ సభ, 15 బిల్లులు ఎగువ సభ ఆమోదించాయి. "మొత్తంగా, 15 బిల్లులు పార్లమెంటు ఉభయ సభల నుంచి ఆమోదం పొందాయి. ఒక బిల్లును లోక్‌సభ నుంచి కేంద్రం ఉపసంహరించుకుంది" అని పార్లమెంటు వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

కొన్ని రోజుల క్రితం, జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్న విషయం తెలిసిందే. పర్యాటకుల వేషంలో వచ్చి 26 మంది పురుషులను కాల్చి చంపారు. దీంతో పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా నిర్ణయాత్మక, విజయవంతమైన ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ 'ఆపరేషన్ సిందూర్'ను భారత్ నిర్వహించింది. దానిపై కూడా పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రత్యేక చర్చ జరిగింది. జులై 28-29 తేదీల్లో లోక్‌సభలో, జులై 29-30 తేదీల్లో రాజ్యసభలో చర్చ సాగింది.

## మహారాష్ట్రలో భూ కుంభకోణాల కలవరం- ఫడణవీస్ సర్కార్‌పై కాంగ్రెస్ ఫైర్

మహారాష్ట్రలో వరుసగా భూ కుంభకోణాలు వెలుగులోకి రావడం రాజకీయంగా కలకలం రేపుతోంది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తనయుడు పార్థ పవార్‌కు చెందిన సంస్థకు రూ.1800 కోట్ల విలువైన భూమిని కేవలం రూ.300 కోట్లకే కేటాయించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న సమయంలోనే మరో భూ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ రూ.200 కోట్ల విలువైన భూమిని రూ.3 కోట్లకే దక్కించుకున్నట్లు కాంగ్రెస్ ఆరోపించింది. ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది.ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయందర్‌లో దాదాపు రూ.200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ.3 కోట్లకు కొనుగోలు చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ ఆరోపించారు. ఆ భూమిని ఓ విద్యాసంస్థను ఏర్పాటు చేయండ కోసం కొనుగోలు చేశారని అన్నారు. ఒక మంత్రి తన సొంత విద్యా సంస్థ కోసం అలాంటి భూవిని సేకరించగలరా అని ప్రశ్నించారు. మహారాష్ట్ర ప్రస్తుత పరిస్థితిని వచ్చి చూడండి అంటూ వ్యాఖ్యలుచేశారు. అయితే ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు.

# మైండ్ చురుగ్గా ఉండేందుకు అద్భుతమైన ప్రాణాయామం..



ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి.. వర్షం కారణంగా వాతావరణం మళ్లీ మారిపోయింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా చాలా మందిలో మూడ్ మారిపోతుంది. చాలా మందికి ఈ సమయంలో పనిలో నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది. ఈ కాలంలో ప్రజల కార్యకలాపాలు తగ్గుతాయి. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచుకోవడం చాలా కష్టం. శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సాధారణ ప్రాణాయామం మీరు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మిమ్మల్ని చురుకుగా ఉంచే రెండు ప్రాణాయామ భంగిమల గురించి తెలుసుకోండి.

**ఈ ప్రాణాయామాలు సోమరితనం నుండి బయటపడటానికి సహాయపడతాయి:**నాడిశోధన ప్రాణాయామ: ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి మీరు మీ వెన్నెముక నిటారుగా,. భుజాలు సడలించి పద్మాసన స్థితిలో కూర్చోండి. ఇప్పుడు మీ కుడి బొటన వేలితో మీ కుడి ముక్కు రంధ్రాన్ని మూసివేసి, ఎడమ ముక్కు రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత కుడి నాసికా రంధ్రం ద్వారా నిదానంగా శ్వాస వదలాలి. అప్పుడు మీ కుడి చేతి ఉంగరపు వేలితో మీ ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసివేసి, కుడి నాసికా రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. అలాగే ఎడమ నాసికా రంధ్రం ద్వారా ఊపిరి పీల్చుకోండి. ఈ ప్రాణాయామం 4 నుండి 5 నిమిషాలు చేయండి. ఇది సోమరితనం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శ్వాసను సులభతరం చేయడానికి మరియు శరీరానికి శక్తినివ్వడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాణాయామం అలసటను తగ్గించి శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి పద్మాసన స్థితిలో కూర్చుని ఆపై మీకు నచ్చిన భంగిమలో మీ చేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. దీన్ని కనీసం 20 నుంచి 30 సార్లు రిపీట్ చేయండి. ఈ ప్రాణాయామం మీ సోమరితనాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రాణాయామం, యోగాభ్యాసం చేయడం వల్ల సోమరితనం తొలగిపోవడమే

# ఈ రకమైన చాక్లెట్ తింటే.. మెదడు, గుండె ఆరోగ్యంగా పని చేస్తాయి!!



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్.క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే.. ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్ ను ఎలా తీసుకోవాలి? ఏ విధంగా తీసుకుంటే మనల్ని రక్షిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**మెదడు ఆరోగ్యం:**టీ, కాఫీలతో ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటున్నారా.. అయితే మీకు ఈ జబ్బులు రావడం గ్యారెంటీ! డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు.. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్ లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.

**డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది:**అదేంటి చాక్లెట్ తీపి కదా.. తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా. అయితే డార్క్ చాక్లెట్ మాత్రం.. రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్-2 డయాబెటీస్ రాకుండా బాగా వర్క్ అవుతుందని అంటున్నారు నిపుణులు. చర్మానికి రక్షణగా:డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక.. యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.

**మూడ్ ని మార్చుతుంది:**ఒక్కోసారి మనకు చాలా ఆందోళనకు గురి అవుతూ ఉంటాయి. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాయి. మనసు చిక్కాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్ గా అవుతారు.

**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్ ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

# ప్రతి అమ్మాయి 25 ఏళ్ల తర్వాత ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి.. లేదంటే మునుముందు ఆ సమస్యలు తప్పవు

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి..

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచడానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..


**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు...** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హెూల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.

**ఆరోగ్యకరమైన కొవ్వులు...** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి.

ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.

**ఐరన్...** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

**ఫైబర్..** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.



# ఆదమరిస్తే అలర్జీ!

అలర్జీ.. ఎప్పుడో ఒకప్పుడు, ఎవరో ఒకరిని ఇబ్బందిపెట్టే సమస్యే. బయటికి వెళ్లినప్పుడు కొందరికి దురద, దద్దుర్లు లాంటివి వస్తుంటాయి. మరికొందరిని అకారణంగానూ వేధిస్తుంటాయి. కాబట్టే, చికిత్స కోసం వైద్యుడి దగ్గరికి వెళ్లినప్పుడు.. ఏం న్నారన్నది ఆరా తీస్తారు. మీరు తీసుకున్న ఆహారంలోని ఏదో ఒక పదార్థం మీ శరీరానికి పడకపోయి ఉండొచ్చనే అంచనాకు వస్తారు. ఇలా, పడని పదార్థాలు లేదా మూలకాలు వివిధ అవయవాలలోకి ప్రవేశించినప్పుడు.. నిరసనగా మన శరీరం చూపించే ప్రతి చర్యనే అలర్జీ అంటారు. కొందరికి పుట్టుకతో అలర్జీలు వస్తాయి. అసలు అలర్జీలకు కారణాలేంటి? ఎన్ని రకాలు? వాటి లక్షణాలేంటి? .. ఈ వారం 'ఊపిరి'లో తెలుసుకుందాం.మన శరీర తత్వానికి సరిపడని పదార్థాలు తిన్నా, తాగినా, పీల్చినా, తాకినా.. మనకు సరిపోని ప్రాంతంలో ఎక్కువసేపు గడిపినా.. అలర్జీ రావచ్చు. కొన్ని పుష్పాల పుప్పొడి, ఫంగస్ కూడా కొందరికి ఇబ్బంది కలిగిస్తాయి. నూటికి 35శాతం మందిలో.. ఈ పడని పదార్థాలు శరీరంలోకి వెళ్లి మలమూత్ర విసర్జన ద్వారా బయటికి రాకుండా.. రక్తంలో కలిసిపోతాయి. దీనివల్ల శరీరం లోపల గాయాలు, పుండ్లు ఏర్పడతాయి. వైద్య పరిభాషలో ఇదే.. అలర్జీ. ఈ మార్పు అవయవంలోని ఏ భాగంలో ఏర్పడితే.. ఆ భాగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. ఊపిరితిత్తుల్లోకి పోతే దగ్గు, చర్మంపై సోకితే దురద, ముక్కులోకి దూరితే తుమ్ములు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.

**అలర్జిక్ మార్చ్, అటోపిక్ మార్చ్ ..**

తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరికి ఈ సమస్య ఉన్నా పుట్టబోయే బిడ్డకు అలర్జీ వచ్చే ఆస్కారం 50 శాతం వరకూ ఉంది. ఇద్దరికీ ఉంటే 70 శాతం మేర ఉంటుంది. అలా పుట్టిన పిల్లలు ఐదు నుంచి పదేండ్ల లోపు కానీ, పదిహేను నుంచి ఇరవై ఏండ్ల లోపు కానీ.. అలర్జీలకు గురికావచ్చు. వీటినే 'చైల్డ్‌హుడ్ అలర్జీస్' అంటారు. కొంతమందికి బాల్యంలో ఎలాంటి అలర్జీలు లేకపోయినా.. 40 నుంచి 60 ఏండ్ల వయసులో బయట పడవచ్చు. చిన్నప్పుడే బిడ్డలో అలర్జీ లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేస్తారు కొందరు. సరైన చికిత్స అందించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం మందులు, ఇన్‌హేలర్స్ వాడితే.. పెద్దగా లాభం ఉండదు. అంతేకాదు, అలర్జీ తాలూకు గాయం ఒక అవయవం నుంచి మరో అవయవానికి వ్యాపిస్తుంది. కొన్ని రోజుల తరువాత సైనసైటిస్‌గా స్థిరపడే ఆస్కారం ఉంది. ఇలా ఒక అవయవం నుంచి మరో అవయవానికి అలర్జీ మారడాన్ని 'అలర్జిక్ మార్చ్ లేదా అటోపిక్ మార్చ్' అంటారు.

**7 నుంచి 9 రకాలు**

ఆయా అవయవాలపై చూపే ప్రభావం ఆధారంగా అలర్జీలు ఏడు నుంచి తొమ్మిది రకాలు. అందులోనూ ఎక్కువగా కనిపించేవి ఐదు రకాల అలర్జీలే. ఆ లక్షణాలను గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సరిపోతుంది. నిర్లక్ష్యం చేసినకొద్దీ ఇబ్బందే. చిట్కా వైద్యాలను నమ్ముకుంటే బాధపడాల్సి వస్తుంది.



**1. అలర్జిక్ ఆస్తమా- ఉబ్బసం**

అలర్జిక్ ఆస్తమా ఊపిరితిత్తులకు అలర్జీ రావడం వల్ల సోకుతుంది. దీనివల్ల రోగి శ్వాస సంబంధ సమస్యను ఎదుర్కొంటాడు.

**లక్షణాలు**

పొడి దగ్గు.
దగ్గుతో పాటు తెమడ పడటం.
ఆయాసం.
ఛాతీ బరువుగా ఉండటం.
గొంతులో దురదగా అనిపించడం.

నిర్ధారణ పద్ధతులు

1. గ్లోబల్ గోల్డ్ స్టాండర్డ్ అలర్జీ స్కిన్ టెస్టింగ్ చాలాచోట్ల అందుబాటులో ఉన్నది. దీనిద్వారా రెండేండ్ల చిన్నారి నుంచి ఎనభై ఏండ్ల వారి వరకూ.. ఎవరికైనా పరీక్షలు చేయవచ్చు.
2. ఫాడియో టాప్ బ్లడ్ మెథడ్%ూా%.దీని ద్వారా కూడా అలర్జీ నిర్ధారణ చేయవచ్చు. సుమారు 180 రకాల అలర్జన్స్, 100 ఆహార పదార్థాలు, 80 పర్యావరణ పదార్థాలను ఈ రెండు పద్ధతుల్లో పరీక్షించవచ్చు. అరగంటసేపు జరిగే ఈ పరీక్ష అనంతరం రోగికి ఎలాంటి ఆహార పదార్థాలు పడటం లేదు, ఎలాంటి పర్యావరణ పరిస్థితులు సరిపోవడం లేదు అన్నది తెలిసిపోతుంది.

**2. అలర్జిక్ రైనైటిస్**

అలర్జిక్ రైనైటిస్.. అలర్జీ ముక్కులోకి విస్తరించడం వల్ల వస్తుంది.

**లక్షణాలు**

ముక్కులో దురద.
ఎక్కువగా తుమ్ములు.
ముక్కు కారడం.

**3. అలర్జిక్ సైనసైటిస్**

అలర్జిక్ సైనసైటిస్ అనేది.. ముఖ భాగంలో ఉన్న ఎముక రంధ్రాలలో అలర్జీ కేంద్రీకృతమైనప్పుడు ఇబ్బంది పెడుతుంది. ఎముక లోపల నీళ్లు ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చి.. మొదట పచ్చని చీముగా, తరువాత చిక్కటి చీముగా మారి జిగురులా ఉండిపోతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన తలనొప్పి.
కళ్లు లాగడం.
చికాకు పెరగడం.
ఫోకస్ తగ్గడం.

**4. అలర్జిక్ అర్టికేరియా**

చర్మం అలర్జీకి ఇది మరో పేరు.

లక్షణాలు

చర్మం ఎండిపోవడం.
ఆ తరువాత దురద ఏర్పడటం.
దద్దుర్లుగా మారడం.
సమస్య తీవ్రమైనప్పుడు పెదవులు వాచిపోవడం.
ముఖం వాచిపోవడం.
మర్మావయవాలు వాచిపోవడం.

అప్పటికీ చికిత్స తీసుకోకపోతే అనాఫలాక్సిస్ అనే ప్రాణాంతకమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అనాఫలాక్సిస్ తీవ్రమైన అలర్జీ. ఐదు నిమిషాల్లోపు చికిత్స అందకపోతే రోగి మృత్యువాత పడవచ్చు. ఇది నూటికి 1-2శాతం మందికి ఉండే అవకాశం ఉంది. సాధారణ అలర్జీలను నిర్లక్ష్యం చేస్తే కనుక.. అవి తీవ్ర రూపం ధరించి అనాఫలాక్సిస్ దశకు చేరుకునే ఆస్కారం ఎక్కువ. అంతవరకూ రాకుండా జాగ్రత్తపడాలి. నిపుణులైన వైద్యులను సంప్రదించాలి.

**5. అలర్జిక్ కోలైటిస్**

పేగుల్లో అలర్జీ కేంద్రీకృతం కావడం వల్ల అలర్జిక్ కొలైటిస్ ఏర్పడుతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన కడుపు నొప్పి.
తిన్న వెంటనే కడుపు నొప్పి.
కడుపు ఉబ్బరం
ఆకలి మంద గించిపోవడం.
..ఇలాంటి వ్యాధులను ఎండోస్కోపి పరీక్ష ద్వారా కూడా మనం గుర్తించలేం.

**ప్రధాన కారకాలు..**

హౌజ్ డస్ట్ మైట్ కంటికి కనపడని 8 కాళ్ల సూక్ష్మక్రిమి..70 నుంచి 80శాతం మందికి అలర్జీలు రావడానికి ఇదే కారణం. పార్థీనియం-వయ్యారి భామ మొక్క పుప్పొడి సుమారు 50-60 శాతం అలర్జీలకు మూలం.

బొద్దింకలు-బొద్దింకల విసర్జన వలన 30-40శాతం ఆస్తమా రోగులు అలర్జిక్ రైనైటిస్ వంటి రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉంది. ఆల్టర్‌నేరియా-ఇది ఫంగస్ జాతికి చెందినది. సుమారు 50 నుంచి 60 శాతం అలర్జీలు దీనివల్ల వచ్చే అవకాశం ఉంటుంది.

**చికిత్స విధానం**

అలర్జన్స్ స్పెసిఫిక్ సబ్‌లింగ్వల్ ఇమ్యునో థెరపీ ఐదేండ్ల లోపు నుంచి ఎనభై ఏండ్ల వారికి అలర్జీ నిర్ధారణ ఆధారంగా నాలుక కింద రెండు చుక్కలు వేసి.. రెండేండ్ల వరకు చికిత్స అందిస్తే 50-60శాతం అలర్జీలు తగ్గే అవకాశం ఉంది.

**యాంటీ ఐజీఈ థెరపీ**

ఆస్తమా తీవ్రంగా ఉన్నవారికి లేదా అలర్జిక్ రైనైటిస్, అలర్జిక్ అర్టికేరియా ఉన్నవారికి, రక్తంలో సీరం ఐజీఈ అలర్జీ శాతం ఎక్కువ ఉన్నవారికి ఇంజక్షన్ రూపంలో ఇస్తారు.

**ఔషధాలు**

అలర్జీల ఆధారంగా రోగికి అవసరమైన మందులను ఏడాది కాలంపాటు ఇవ్వడం జరుగుతుంది.

**కరోనా వ్యాక్సిన్ వల్ల**

2020 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల్లో.. అలర్జీ ఉన్నవారు కరోనా వ్యాక్సిన్ తీసుకోకపోవడం మంచిదని సూచించారు. దీనివల్ల కొందరిలో ఆయా అలర్జీలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉన్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. కొవిడ్ తీవ్రతకు గురైనవారిలో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారే అధికం. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారంతో, ఆరోగ్యకర జీవనశైలితో, అప్రమత్తతతో.. అన్నిటికీ మించి మంచి వైద్యంతో ఈ రుగ్మతను తేలికగా అధిగమించవచ్చు.

దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం 09 నవంబర్ 2025

# పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించిన శ్రీవిద్య






'పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నా

'పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నారు చందమామ కథలను కార్టూన్ నెట్‌వర్క్‌లు మింగేశాయి. బాలమిత్ర పుస్తకాలకు హెూమ్‌వర్క్‌లు శత్రువుగా మారాయి. దీంతో పిల్లల కథలు కనుమరుగు అయిపోయాయి. మొత్తంగా బాల సాహిత్యం అటకెక్కింది. ఆ కమ్మని జ్ఞాపకాలకు ' పేరుతో మళ్లీ ప్రాణం పోస్తున్నారు శ్రీవిద్య. ఈమె రూపొందించిన తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాలు పిల్లలను నవ్విస్తాయి. ఏడ్పిస్తాయి. ఆలోచింపజేస్తాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న పుస్తకాలకు ఎపిక్ బుక్స్ పూర్తిగా భిన్నమనీ, ఫోన్ అలవాటు నుంచి పిల్లల దృష్టిని మళ్లించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని శ్రీవిద్య గర్వంగా చెబుతున్నారు.

**విదేశాల నుంచి తిరిగొచ్చి..**

ముళ్లపూడి శ్రీవిద్య స్వస్థలం భద్రాచలం. చాలా సంవత్సరాల క్రితమే వీరి కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. పెండ్లి తర్వాత భర్త వాసుతో అమెరికా వెళ్లారు. ఎనిమిదేండ్లు అక్కడే ఉన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం గచ్చిబౌలిలో ఉంటున్నారు. తన పిల్లలకు మంచిమంచి కథలు చెబుదామని పుస్తకాల కోసం ఎన్నోచోట్ల వెతికారు శ్రీవిద్య. కానీ, ఎక్కడా నాణ్యమైన బాల సాహిత్యం దొరకలేదు. దీంతో, చాలా నిరాశగా అనిపించింది. పిల్లల కోసం తానే మంచి కథల పుస్తకాలను అందుబాటులోకి తెస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. అక్కడితో ఆగిపోకుండా.. 'హనుమంతునితో సాహసయాత్ర–ఒక దీపావళి కథ' పేరుతో తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాన్ని తెచ్చారు. పుస్తకాన్ని ఆర్డర్ చేసిన చిన్నారినే ముఖ్యపాత్రగా తీసుకుని కథ నడిపిస్తారు. దీంతో హనుమంతునితో సాహసయాత్ర చేసినట్టు, రాముడికి యుద్ధంలో సహాయపడినట్టు, రావణుడి మీద గెలిచినట్టు.. కలల లోకంలో విహరించిన అనుభూతిని కలిగిస్తారు. దీంతో పిల్లలు ఆనందపడిపోతారు. మళ్లీ మళ్లీ చదువుతారు. నేస్తాలతోనూ చదివిస్తారు. అలా పుస్తకాలతో స్నేహం ఏర్పడుతుంది. అదే అనుబంధంగా మారుతుంది.

**ఆకర్షించే రంగుల్లో**

పిల్లల కోసం కథలు రాయడం ఒక ఎత్తయితే, ఆ కథలకు బొమ్మలు గీయడం మరో ఎత్తు. అందులోనూ ఆ బొమ్మలు చిన్నారులను ఆకర్షించేలా రకరకాల రంగుల్లో ఉండాలి. పెద్దగా కనిపించాలి. భాష విషయానికొస్తే.. ప్రాస అదనపు ఆకర్షణ అవుతుంది. 'మా ఇద్దరు పాపలకు కథలు చెప్పేటప్పుడు ఎలా చెబితే బాగా అర్థమవుతుంది? భాష ఎలా ఉండాలి? అనే కోణంలో చాలా అధ్యయనం చేశాను' అంటారు శ్రీవిద్య. చాలా కథలకు శ్రీవిద్య భర్త వాసు కథా కథనాలను అందించారు. బొమ్మలు వేసే బాధ్యత మాత్రం ఆమే తీసుకున్నారు. పిల్లల ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుని.. అందుకు తగ్గట్టుగా, మనసుకు హత్తుకునేలా బొమ్మలు గీయడానికి చాలా శ్రమపడాల్సి వచ్చిందంటారు శ్రీవిద్య. తాను బీటెక్ చదివి ఉండటం, అందులోనూ సాఫ్ట్‌వేర్ రంగం గురించి తెలిసి ఉండటం వల్ల.. ఆ సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్‌లో బొమ్మలు గీసేందుకు దోహదపడిందని వివరిస్తారామె.

**విదేశాల నుంచీ ఆర్డర్లు..**

పిల్లలతోపాటు వారి తల్లిదండ్రుల నుంచీ ఎపిక్ బుక్స్ తొలి ప్రచురణ పట్ల సానుకూల స్పందన వచ్చింది. దీంతో మరో ఐదు పుస్తకాలను అందుబాటులోకి తెచ్చారు శ్రీవిద్య. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలతోపాటు దీపావళి, సంక్రాంతి పండుగల విశేషాలతో పుస్తకాలను ముస్తాబు చేశారు. ఈ రచనలను ప్రవాసులు మరింత ఇష్టపడుతున్నారు. అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాల నుంచి ఆర్డర్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఆర్డర్ అందిన వారం రోజుల్లోనే చేరేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అల్లు అర్జున్, సోనూసూద్, స్వప్నాదత్ కోరికోరి ఎపిక్ బుక్స్ తెప్పించుకున్నారని ఆనందంగా చెప్పారు శ్రీవిద్య. త్వరలోనే హిందీ, బెంగాలీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ వీటిని అందుబాటులోకి తేవాలన్నది ఆమె ఆలోచన.

# పెద్ద అందగత్తెలకు..







ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి... అన్నది నేటి యూత్ మాట.

పెద్ద అందగత్తెలకు..

ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి అన్నది నేటి యూత్ మాట. నగల్లోనూ అదే దారి. ఓవర్‌సైజ్డ్ లాకెట్ ఇప్పుడు ఆభరణాల అడ్డాలో కొత్తకొమ్మ. నగ ఏదైనా లాకెట్ మరీ పెద్దగా ఉండటమే వీటి ప్రత్యేకత.

అతివ అలంకారంలో అగ్రతాంబూలం ఆభరణాలదే. అందుకే అందులో ఎన్నో రకాలు, ఎన్నెన్నో డిజైన్లు. కాసులపేరు నుంచి కాలిమెట్టెల దాకా, వడ్డాణం నుంచి వేలి ఉంగరం దాకా ఎప్పటికప్పుడు కొత్తకొత్తగా ముస్తాబవుతుంటాయి. కాబట్టి డిజైనర్లు ఏ కొత్త ప్రయోగాన్నయినా ముందుగా నగలపైనే చేస్తారు. అందులోనూ మరీ ముఖ్యంగా కలకంఠి కంఠాన్ని అలంకరించే కంఠాభరణాలలో లెక్కకు మిక్కిలి వైవిధ్యాలు సృష్టిస్తుంటారు. సన్నటి గొలుసు నుంచి రాణీ హారాల దాకా ఎన్నెన్నో చిత్రాలు చెక్కుతుంటారు. ఇక, ఇప్పుడు ఇందులోనే భారీ లాకెట్లను ప్రయోగానికి ఎన్నుకున్నారు. గగనతలాన రాకెట్లలాగే ఇది కూడా మార్కెట్‌లో రివ్వున ఎగసింది. అతివ మదిలో మెరిసింది. ఇంకేం, సాదా బంగారు నగల నుంచి రాళ్ల గొలుసుల దాకా అన్నిటా ఓవర్ సైజ్డ్ లాకెట్లు కళ్లనిండుగా కనిపిస్తున్నాయి. చూడగానే కొంత ప్రత్యేకంగా, మరింత చిత్రంగా దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా టెంపుల్ జువెలరీలో ఇవి ఎక్కువగా తయారవుతున్నాయి. ఏ వేడుకలోనో వీటిని చూసిన దగ్గరివారు, కాస్త ఓవర్ అయిందేమో% అని అన్నా, ఉయ్ వాంట్ దట్ అతి%ా% అనేస్తున్నారు అతివలు.

# ఒకే ఒక..ఆశ





'ఎత్తు పల్లాల మధ్య సాగిపోయే జీవిత ప్రయాణంలో పైకి రావడం గొప్ప కాదు. కానీ.. బతుకు శాపగ్రస్తమై, సమాజం నుంచి వివక్ష ఎదురైన పరిస్థితుల్లోనూ పట్టుదలతో ఉన్నత స్థితికి చేరుకోవడం గొప్ప. ట్రాన్స్‌జెండర్ ఆషాడం ఆశ జీవితమే ఇందుకు ఉదాహరణ. ఒకప్పుడు యాచన చేస్తూ బతికిన తను సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని తీర్మానించుకున్నారు. ఆ సంకల్పానికి తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలిచింది. ఆ మార్పు యాత్ర ఆశ మాటల్లోనే..

%కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ మా సొంతూరు. రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ హక్కు ట్రాన్స్ జెండర్స్‌కూ వర్తిస్తుంది. కానీ, చాలామందికి మేమంటే చులకన. ఇలాంటి పరిస్థితే నాకూ ఎదురైంది. అమ్మానాన్నలకు మేం నలుగురం. నేను ట్రాన్స్‌జెండర్ అని తెలిశాక బంధువులు చిన్నచూపు చూడటం మొదలుపెట్టారు. అమ్మ, నాన్న, అక్క, సోదరులు మాత్రం నాతో మామూలుగానే ఉండేవారు. నావల్ల ఎవరికీ ఇబ్బంది కావొద్దనే ఇంటికి దూరంగా బతుకుతున్నా. ముంబై, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో కొంతకాలం భిక్షాటన చేశాను. ఆ అడుక్కున్న డబ్బులోంచే కొందరికి వాటా ఇవ్వాల్సి వచ్చేది. పోలీసులతోనూ ఇబ్బందులు ఎదురయ్యేవి. డిగ్రీ చదివిన నేను ఇంత దుర్భర జీవితం గడపాలా? అనే ప్రశ్న నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేది. దీంతో ఓ బలమైన నిర్ణయానికొచ్చాను. గౌరవప్రదంగా జీవించాలని నిర్ణయించుకున్నాను.

**గ్రాఫిక్ డిజైనింగ్ నేర్చుకున్నా..**

గ్రాఫిక్ డిజైనింగ్‌లో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఎవరో చెప్పారు. కానీ, మిగతావాళ్ల మధ్య నేను ఇమడగలనా? అనే భయం వెంటాడేది. అయినా, మొండి పట్టుదలతో కరీంనగర్‌లోని ఆరెంజ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు రవీందర్ సార్‌ను సంప్రదించాను. నా నిర్ణయాన్ని ఆయన ప్రోత్సహించారు. విజయవంతంగా కోర్సు పూర్తి చేశాను. ఇంట్లో నుంచే జాబ్ వర్క్ మొదలుపెట్టాను. ఫొటోగ్రఫీలోనూ ప్రావీణ్యం సాధించాను. ఆరునెలల క్రితం సొంతంగా ఫొటో స్టూడియో ఏర్పాటు చేసుకున్నాను. నా నేపథ్యం కారణంగా పెద్దగా ఆర్డర్స్ వచ్చేవి కావు. దీంతో ఆర్థికంగా ఇబ్బంది అయ్యింది. ప్రస్తుతం, 'ఇన్ఫో' అనే కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్‌లో ట్రెజరర్‌గా పనిచేస్తున్నాను. ఎల్జీబీటీ కమ్యూనిటీకి మా ఆర్గనైజేషన్ తరఫున సహకారం అందిస్తున్నా. గతంలో ఓ ఎన్జీవోలో పని చేశాను. కరోనాలో చాలామంది ట్రాన్స్‌జెండర్స్‌కు దగ్గరుండి మరీ వ్యాక్సిన్స్ ఇప్పించాను. గత ఏడాది జరిగిన ట్రాన్స్‌జెండర్స్ మేళాలో తెలంగాణ ప్రభుత్వం నన్ను 'ఉత్తమ ట్రాన్స్ జెండర్'గా ఎంపిక చేసింది.

**కొత్త మలుపు..**

ఓసారి మా 'ఇన్ఫో' సంస్థ కార్యక్రమానికి కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ ముఖ్య అతిథిగా వచ్చారు. నేను డిజైన్ చేసిన బ్రోచర్ చూసి ఆశ్చర్యపోయారు. ఫొటో స్టూడియో నిర్వహణలో నా ఆర్థిక ఇబ్బందులను గ్రహించి.. సఖి సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. అక్కడి నుంచి మెప్మా (మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్)కు వెళ్లాను. వాళ్లే నన్ను 'వీ హబ్'కు పరిచయం చేశారు. 'వీ హబ్' అధికారులు నాకు రాయితీ మీద రుణం ఇప్పించేందుకు ఎంతో శ్రమించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద రుణం మంజూరు చేయించడానికి.. రిజిస్ట్రేషన్, ట్రేడ్ లైసెన్స్, బ్యాంక్ అకౌంట్ వంటివన్నీ దగ్గరుండి చూసుకున్నారు.

సర్టిఫికెట్స్‌లో నా జెండర్ 'మేల్' అని ఉంటుంది. ఆధార్, గుర్తింపు కార్డుల్లో మాత్రం వేరుగా ఉండటంతో నా దరఖాస్తు తిరస్కరించారు. మళ్లీ గరిమా అగర్వాల్ మేడం చొరవ తీసుకుని.. బ్యాంక్ వారికి లేఖ రాశారు. ఇటీవలే రూ.5 లక్షల సబ్సిడీ రుణం మంజూరైంది.

ఫొటో స్టూడియోకు కావాల్సిన సౌకర్యాలన్నీ సమకూర్చుకున్నా. తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చి సమాజంలో సముచిత స్థానం కల్పించింది. చాలా సంతోషకరమైన విషయం ఇది. చివరగా ఒక్క మాట.. మన దేశంలో పురుషులతో సమానంగా మహిళలను గౌరవిస్తారు. కానీ.. మమ్మల్ని మాత్రం చిన్నచూపు చూస్తారు. ట్రాన్స్‌జెండర్లు అంటే భిక్షాటన, సెక్స్ వర్కర్స్ అనే భావన ఉంది. చేయూతనిస్తే గౌరవంగా బతికేందుకు మాలో చాలామంది సిద్ధంగా ఉన్నారు. ఈ దిశగా సమాజం చొరవ చూపాలి.

# డప్పు కళామతల్లులు!

ఈ అమ్మలు.. ఆదితాళం అంతరించిపోకుండా నడుంబిగించారు.అనాది వాయిద్య కళకు ప్రాణం పోసేందుకు గజ్జెకట్టి చిర్రె, చిటికెనతో బరిలోకి దూకారు. 'ఝూం తక్ నకనఖ్.. ఝూం తక్ నకనఖ్.., ధన్నాక్ మిన్నాక్.. ధన్నాక్ మిన్నాక్, తరిగిడ తరిగిడ.. తరిగిడితా' అంటూడప్పు వరుసలపై పట్టు సాధించారు. 'జజ్జనకరి జనారె..' శబ్దాలకు లయబద్ధంగా చిందులేస్తున్నారు. అది అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక.. ఆ రోజు రాజ్‌భవన్ దేదీప్యమానంగా వెలుగుతున్నది. చుట్టూ వందలమంది.. వేదిక పక్కనే అతిథులు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలు. ఆ పక్కనే గరిడేపల్లి మండలానికి చెందిన మహిళా డప్పు బృందం. వ్యాఖ్యాతల నుంచి పిలుపు వచ్చిన వెంటనే.. వేదికమీదికి దూసుకెళ్లారు. వారు కొట్టే డప్పు దరువు.. గజ్జెకట్టి ఆడే చిందు, ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు చూసి కరతాళ ధ్వనులు మారుమోగుతున్నాయి. కాలిపాదాలు లయబద్ధంగా చప్పుడు చేస్తున్నాయి. ఆ ప్రశంసలకు ఆ కళామతల్లుల కండ్ల వెంట ఆనంద బాష్పాలు. కారణం.. 'మొగుళ్లను, పిల్లలను వదిలేసి ఈ డప్పులేంది? ఈ తిరుగుడేంది? ఆ గెంతుడేంది?', 'నువ్ కులంకాని కులంల జేరి, అట్ల డప్పు కొడుతుంటే మనోళ్లు మస్తు బాధపడుతుర్రు', 'చెక్క బజన్లు పోయినయ్.. కోలాటాలు పోయినయ్.. ఇప్పుడు డప్పుకొచ్చిందా యవ్వారం'.. ఇలాంటి ఎన్నో సూటిపోటి మాటలతో చిల్లులు పడిన గుండెలకు ఆ చప్పట్లు ఊరటనిచ్చాయి. ఆ రోజు సామాజిక మాధ్యమాలు, న్యూస్ చానెళ్ల ద్వారా ఆ కార్యక్రమాన్ని వీక్షించిన గరిడేపల్లి చుట్టుపక్కల గ్రామాల మగవారి నోళ్లు దెబ్బకు మూత పడ్డాయి. 'శెభాశ్ మనూరి పేరు నిలబెట్టారు.. డప్పు కళకు కొత్త ఊపిరులిచ్చారు' అంటూ గేలి చేసిన నోళ్లే పొగుడుతుంటే ఆ కళామతల్లులు సంబురంతో పొంగిపోయారు. అదో జీవితకాల జ్ఞాపకం.

**వాద్యకళ సారథులుగా..**

వీళ్లంతా పొలం పనులు చేసుకుంటూ.. రేల పాటలు పాడుకునే సాధారణ మహిళలు. ఒకప్పుడు గరిడేపల్లి మండలంలో డప్పు కళ ఓ వెలుగు వెలిగింది. పుట్టుక నుంచి చావు వరకు ఏది జరిగినా డప్పు దరువు వినిపించాల్సిందే. అలాంటిది తోలు డప్పులు అంతరించినయ్. డప్పులు కొట్టేవారే కరువయ్యారు. నాడు వందల సంఖ్యలో ఉన్న డప్పు కళాకారులు నేడు పదుల సంఖ్యలోకి వచ్చారు. పొలం పనుల సమయంలో అంతరించిపోతున్న ఈ కళ గురించి చర్చించేవాళ్లు.

సేద్యం పనులకు ముఠాలు కట్టినవారే.. డప్పు కళను బతికించుకునేందుకు కూడా బృందాలుగా ఏర్పడే ఆలోచన చేశారు. ఉన్న ఊరి నుంచి పొరు గూరికి పొలం పనులకు వెళ్లినప్పుడు కూడా ఇదే చర్చ. ఆ చర్చల్లో భాగమైన పొరుగూరి స్త్రీలు కూడా డప్పు బృందాలుగా ఏర్పడాలని నిర్ణయించారు. డప్పు నేర్పే గురువుల కోసం వెతుకుతున్న క్రమంలో గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీశ్ తారసపడ్డారు. అంతరించిపోతున్న కళను బతికించు కోవాలని తపిస్తున్న సతీశ్‌కు.. నిండైన ఉత్సాహంతో ఉన్న మహిళల నుంచి పిలుపురావడంతో ఉచితంగానే డప్పు కళ నేర్పేందుకు ఒప్పుకొన్నారు.

ఉదయం కూలి.. రాత్రి విద్య ఈ మహిళలంతా ఉదయం కూలిపనులకు వెళ్లి.. రాత్రిపూట డప్పు నేర్చుకునేవారు. పీటలు, చెక్కలపై మొదలైన ప్రస్థానం.. నేడు రాజ్‌భవన్, రవీంద్రభారతి వేదికలపై ప్రదర్శించే స్థాయికి చేరింది. తమ భర్తల సహకారంతో విద్య నేర్పే గురువుకు వంతులవారీగా



భోజనం ఏర్పాట్లు చేసేవారు. చెమ టోడ్చిన కష్టం నుంచి మిగిలిన సొమ్మును గురుదక్షిణగా ఇచ్చేవారు. ఒక ఊరితో మొదలైన ఈ డప్పు కళ ప్రస్థానం.. క్రమంగా చుట్టుపక్కల గ్రామాలకూ పాకింది. కులాలకు అతీతంగా మహిళలు డప్పు కళను నేర్చుకునేందుకు ముందుకొచ్చారు. ఒక్కో గ్రామం నుంచి సుమారు 20 మంది వరకు మహిళలు డప్పు విద్యను నేర్చుకున్నారు. రాత్రి నేర్చుకున్న విద్యను.. వరుసలను ఉదయం పనుల్లో వల్లెవేసేవారు. క్యారేజీలపై దరువులు ప్రాక్టీస్ చేసేవారు.

**8 గ్రామాల నుంచి..**

డప్పు కళను ఇప్పటివరకు పురుషులే అభ్యసించారు. అయితే, అంతరించిపోతున్న కళను బతికించుకునేందుకు, దేశవ్యాప్తంగా ప్రచారం కల్పించేందుకు డప్పు గురువు సతీశ్ తొలి సారిగా పురుషులకు దీటుగా మహిళా డప్పు బృందాన్ని తయారుచేశారు. వీరిలో కోలాటాలు నేర్చుకునే మహిళలు సైతం, కుల మతాలకు అతీతంగా జతకలవడంతో అనతి కాలంలోనే గరిడేపల్లి మండలంలోని ఎనిమిది గ్రామాల నుంచి సుమారు 200 మంది మహిళా డప్పు వాయిద్యకారులు సిద్ధమయ్యారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101